క్లుప్తంగా

వార్డుల్లో మద్దతుగా ప్రచారం



వినుకొండ(నూజెండ్ల): వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్‌యాదవ్‌ల విజయాన్ని కాంక్షిస్తూ పట్టణంలోని 20వ వార్డులో వార్డు కౌన్సిలర్ నంది అంజనిదేవి నరసింహారావు దంపతులు భారీ ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. 179,180 బూత్‌ల పరిధిలోని వీధులు, ఇళ్లల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో మహిళలు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని గేదె మృతి

వినుకొండ(నూజెండ్ల): గుర్తు తెలియని వాహనం ఢీకొని గేదె మృతిచెందిన సంఘటన వినుకొండ రూరల్ మండలం చీకటీగలపాలెం వద్ద జాతీయరహదారిపై గురువారం జరిగింది. నూజెండ్ల మండలం టి.అన్నవరం గ్రామానికి చెందిన బాలకోటయ్యకు చెందిన గేదె రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి అక్కడిక్కడే మృతిచెందింది. గేదె విలువ రూ.80 వేలు ఉంటుందని బాధితుడు తెలిపాడు.

వైఎస్సార్ సీపీలోకి పలువురు చేరిక



వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వినుకొండ మండలం వెంకుపాలెం గ్రామానికి చెందిన 5 కుటుంబాలు, నడిగడ్డ గ్రామానికి చెందిన 5 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు పార్టీలో చేరిన వారందరిని వైఎస్సార్ సీపీ కుటుంబసభ్యులుగా చూస్తామని, రానున్న రోజుల్లో పార్టీలో సముచిత స్థానం కల్పిస్తాని హామీ ఇచ్చారు.అర్హులైన ప్రతిఒక్కరికి వారి బ్యాంక్ ఖాతాల్లోనే సంక్షేమ పథకాల నగదు జమ చేయడం జరిగిందన్నారు.రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా అనిల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇర్లపాడులో నుంచి...

శావల్యాపురం: మండలంలోని ఇర్లపాడు గ్రామానికి ఐదు మంది కుటుంబాలకు చెందిన వారందరూ తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్ సీపీలోకి చేరినట్లు మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ భీమని అంకారావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సమక్షంలో ఐదవ వార్డు టీడీపీ మెంబరు బిక్కి వీరాంజినేయులు చౌదరి, ఐదు కుటుంబాల చెందిన వారందరూ పార్టీ కండువలు కప్పి ఘనంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

●ఓట్ ఫ్రం హోం



మండలంలో గృహ ఓటింగ్‌కు ఎంపిక చేసిన దివ్యాంగులు, 85 ఏళ్ల పైబడిన వృద్ధులకు పోలింగ్ కార్యక్రమం మొదలైంది. పోలింగ్ ఆఫీసర్ కృష్ణానాయక్ ఆధ్వర్యంలో ఇళ్ల వద్దనే పోలింగ్ ప్రక్రియ నిర్వహించారు. పోలింగ్ కేంద్రంలో మాదిరిగా నిబంధనలు పాటించారు. యడ్లపాడులో ఎంపిక చేసిన 9 మంది గృహ ఓటింగ్ సద్వినియోగం చేసుకున్నారు. కార్యక్రమంలో ఏపీవో మోజేష్, ఓపీవోలు వై.నాగేంద్రబాబు, బుజ్జిబాయి, సూక్ష్మ పరిశీలకుడు వి.ఆనంద కుమార్‌బాబు, సెక్టార్ అధికారి సరిత, సూపర్‌విజన్ అధికారి నాగరత్నం, వీఆర్వో కోటేశ్వరరావు, బీఎల్‌వో ప్రసన్న పాల్గొన్నారు.

–యడ్లపాడు

ఇంకా అభివృద్ధి చేయాలి

- మరో అవకాశం ఇస్తే చేసి చూపిస్తా
- వినుకొండ రూపురేఖలు మారుస్తా
- వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



వినుకొండ(నూజెండ్ల): వినుకొండ నియోజకవర్గం ఏర్పడిన తరువాత 2019 ఎన్నికల్లో 29 వేల అత్యధిక రికార్డు మెజార్టీతో విజయం సాధించిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వినుకొండ అభివృద్ధిలో కూడా ఏ ఎమ్మెల్యే చేయలేని అభివృద్ధి చేసి రికార్డు సృష్టించారు. పట్టణానికి మంచినీరు, విద్యుత్ సమస్య, వినుకొండ ఘాట్ రోడ్డు ఇలాటి అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయి వారి హయాంలో. తనుకు మరో అవకాశం ఇస్తే వినుకొండను ఎలా అభివృద్ధి చేస్తానన్నది సాక్షితో వివరించారు ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు...

ప్ర. ఎమ్మెల్యేగా మీరు చేసిన అభివృద్ధి?

జ. గతంలో వినుకొండ పట్టణ ప్రజలకు కనీసం తాగునీరు కూడా అందుబాటులో లేని పరిస్థితి నుంచి తాము అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సహాయ సహకారాలతో 50 ఎకరాల సింగరచెరువును 270 ఎకరాలు విస్తరించి వినుకొండ ప్రజలకు పూర్తిగా తాగునీటి సమస్యను పరిష్కరించా. అలాగే వినుకొండ పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారంతో పాటు అర్బన్ హెల్త్ సెంటర్‌లు, వినుకొండ రామలింగేశ్వర ఆలయం ఘాట్‌రోడ్డు నిర్మాణం, ఎన్ఎస్‌పీ కాలువలపై సీసీ రోడ్లు, బాలికల హైస్కూల్ అదనపు తరగతి గదుల నిర్మాణం, ట్రామా కేర్ సెంటర్, మున్సిపల్ స్టేడియం, ఎస్టీ గురుకుల పాఠశాల నిర్మాణం, మార్కెట్ యార్డులో వైఎస్సార్ అగ్రి ల్యాబ్‌తో పాటు నియోజకవర్గంలో సబ్‌స్టేషన్‌లు, కోల్డ్ స్టోరేజీలు, గిడ్డంగులతో పాటు వందల కోట్లతో అభివృద్ధి పనులు చేశా.

ప్ర. గతంలో ఇప్పటికి వినుకొండ నియోజకవర్గంలో మార్పు ఏమిటి ?

జ.గతంలో కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీలు పరిపాలనలో పెద్దగా అభివృద్ధి జరగలేదు. అనంతరం 14 ఏళ్ల పాటు అధికారంలో ఉన్న చంద్రబాబు, పదేళ్ల పాటు ఎమ్మెల్యేగా ఉన్న జీవీ ఆంజనేయులు హయాంలో వినుకొండ నియోజకవర్గంలో జన్మభూమి కమిటీల పేరుతో దోపిడీ, మద్యం, ఇసుక, రేషన్ మాఫియా, నాసిరకం పనుల పేరుతో కోట్లాది రూపాయల ప్రజాధనం లూటీ చేయడం తప్ప ఎలాంటి అభివృద్ధి జరగలేదు. అలాగే ఏబీఎం ఆస్తుల ఆక్రమణలు, ముస్లిం మైనార్టీ స్థలాల కబ్జాలు చేయడంతో పాటు సామాన్యుల ఆస్తులకు కూడా రక్షణ లేకుండా పోయింది. తాము అధికారంలోకి వచ్చిన తరువాత ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్టవేశాం. ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడంతో పాటు టీడీపీ హయాంలో ఆక్రమణలకు గురైన భూములు ముస్లింలకు, క్రైస్తవులకు వారివారి స్థలాలను అప్పజెప్పాం.

ప్ర. గతానికి–ఇప్పటికీ సంక్షేమంలో తేడా ఉందా?

జ. గత టీడీపీ ప్రభుత్వంలో సంక్షేమం జన్మభూమి కమిటీలు సూచించిన వారికే అరకొర జరిగేవి. మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అందించిన సంక్షేమాన్ని కొనసాగిస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మారుమూల గ్రామాల్లో పేదలకు సైతం సంక్షేమ పథకాలు అందించారు. నవరత్నాల పేరుతో చదువుకునే పిల్లల నుంచి పండు ముసలి వరకు అన్నివర్గాల ప్రజలకు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు ఎలాంటి అవినీతికి తావులేకుండా నేరు బ్యాంక్ ఖాతాల్లో జమ చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుంది.

ప్ర. మరోమారు అవకాశం ఇస్తే ఏం చేస్తారు?

జ. వినుకొండ నియోజకవర్గంలో గతంలో ఎవరూ చేయలేని అభివృద్ధి ఐదేళ్లలో చేసి చూపించాం. రాబోయే ఐదేళ్లలో ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లి వినుకొండ నియోజకవర్గాన్ని మరింత వేగవంతంగా అభివృద్ధి చేస్తాం. వంద కోట్ల నాబార్డు నిధులతో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం, ఈపూరు, నూజెండ్ల ఆసుపత్రుల నిర్మాణాలు పూర్తి చేయడం వరికపూడిశెల ప్రాజెక్టు పూర్తిచేసి బొల్లాపల్లి ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించడం, రామలింగేశ్వర ఆలయ నిర్మాణం పూర్తి చేసి వినుకొండ ప్రజలకు అందించడం, ఏనుగుపాలెం రోడ్డులో రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేయడం, గుండ్లకమ్మ నదిపై పువ్వాడ, గోకనకొండ గ్రామాలను కలుపుతూ బ్రిడ్జి నిర్మాణం, నాగిరెడ్డిపల్లి– అందుగులపాడు వద్ద జాతీయ రహదారిని కలుపుతూ బ్రిడ్జి నిర్మాణంతో పాటు ఐదేళ్లలో వినుకొండను రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చేవిధంగా అభివృద్ధి చేస్తా. మాట ఇస్తే చేసి చూపిస్తాననే ప్రజల నమ్మకానికి అనుగుణంగా వినుకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

- ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేందుకు కృషి చేస్తా
- నియోజకవర్గ సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై అవగాహన ఉంది
- వైఎస్సార్ సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు



సాక్షి ఇంటర్వ్యూ

చిలకలూరిపేట: విద్యార్థి, యువజన నాయకుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి కార్పొరేటర్‌గా, గుంటూరు నగర పాలక సంస్థ మేయర్‌గా పిన్న వయసు నుంచే ఓటమి ఎరుగని రాజకీయ ప్రస్థానం అతని సొంతం. ప్రజలతో మమేకమయ్యే విధానం, వాక్చాతుర్యం, జనంలోకి చొచ్చుకుపోయే తత్వంతో ప్రత్యర్థిపార్టీకి ముచ్చెమటలు పట్టిస్తున్నారు. చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న కావటి శివనాగ మనోహర్ నాయుడు వెల్లడించారు.

ప్రశ్న: చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి పోటీ చేయడాన్ని మీరు ఏ విధంగా భావిస్తున్నారు.?

జవాబు: చాలా అదృష్టంగా భావిస్తున్నా. నేను జగనన్న సైనికుడ్ని. ఆయన ఆదేశాల మేరకు ఇక్కడి నుంచి పోటీ చేసే అవకాశం లభించటం జీవితంలో గొప్ప విషయంగా భావిస్తున్నా. ఈ ప్రాంతం చిన్ననాటి నుంచి నాకు ఎంతో సుపరిచితమైనది. ఎందరో స్నేహితులు, బంధువులు ఇక్కడ ఉన్నారు. నియోజకవర్గంపై పూర్తి అవగాహన ఉంది.

ప్రశ్న: ఈ ఎన్నికల్లో గెలుపు అవకాశాలు ఎలా ఉన్నాయి.?

జవాబు: ఖచ్చితంగా చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి గెలుపొందుతానని భావిస్తున్నా. అందుకు నియోజకవర్గ ప్రజలు నాపై చూపుతున్న ఆదరాభిమానాలే కారణం. అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ రాష్ట్రంలో క్లీన్‌స్వీప్ చేసి చారిత్రక విజయం సాధించబోతోంది.

ప్రశ్న: విజయంపై అంత నమ్మకం ఎలా వచ్చింది.?

జవాబు: చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్తగా మా పార్టీ నన్ను నియమించినప్పటి నుంచి ప్రజల మధ్య వారితో మమేకమై తిరుగుతున్నా. నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి ప్రజల కష్టసుఖాలు, స్థానిక సమస్యలు తెలుసుకున్నా. 2014 నుంచి 2019 వరకు గత టీడీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలు ఎంతో విసిగి పోయారు. నియోజకవర్గంలో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ఆయన సతీమణి కలసి అన్ని వర్గాల ప్రజలను, వనరులను దోచుకుతిన్నారు.అందుకే ఆయనను గత ఎన్నికల్లో చిత్తుగా ఓడించారు. ప్రత్తిపాటి చేసిన అరాచకాలు ఈ ప్రాం ప్రజలు ఇంకా మరిచిపోలేదు. ఎన్నికల ప్రచారంలో ప్రతి గ్రామంలోనూ ఆయన చేసిన దుర్మార్గాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు.

ప్రశ్న: ఇక్కడి ప్రధాన సమస్యలు గుర్తించారా?

జవాబు: సమస్యలు ఉన్నాయి. ముఖ్యంగా నియోజకవర్గ ప్రజలు తాగు, సాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలో సైతం రోజుమార్చి రోజు నీటి సరఫరా చేస్తున్నారు. శివారు కాలనీలకు ట్యాంకర్ల ద్వారా నీటిసరఫరా చేయాల్సి వస్తుంది. పట్టణంలో మంచినీటి సమస్య పరిష్కారానికి పురపాలక సంఘం చెల్లించాల్సిన నిధుల్లో రూ. 63 కోట్లు ఇచ్చేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది.

ప్రశ్న: మురికివాడల అభివృద్ధిపై మీ స్పందన?

జవాబు: పట్టణంలోని మురికి వాడలతో పాటు పలుగ్రామాల్లో మౌలికవసతుల కల్పనకు కృషి చేస్తా. పట్టణంలో పాతకాలం నాటి డ్రైనేజీ వ్యవస్థ స్థానంలో కొత్తగా అవసరమైన మేరకు డ్రైనేజీల నిర్మాణం చేపడతాం. గ్రామీణ ప్రాంతాల్లో శ్మశాన వాటికల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తాం. పట్టణంలో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని న్యాయవాదులు ఎంతో కాలంగా అడుగుతున్నారు. ఈ సమస్యపైన దృష్టి సారిస్తాం.

ప్రశ్న: సామాజిక వరాలకు చేసే మేలు వివరిస్తారా?

జవాబు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో బీసీలకు బీసీ భవన, కాపులకు కాపు కమ్యూనిటీ హాలు నిర్మాణానికి ఇప్పటికే పట్టణ పరిధిలో స్థల సేకరణ పూర్తయింది. ఎన్నికలు సమీపిస్తుండటంతో నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. వీటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభింప చేస్తాం.

ప్రశ్న: ఓటర్లను మీరు కోరేదేమిటి?

జవాబు: ప్రజాస్వామ్యంలో నాయకుడు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి. ఓట్లు వేయించుకొని పదవులు తెచ్చుకొని దోపిడీకి పాల్పడే వారిని దూరంగా ఉంచాలి. మా నాయకుడు జగన్ మోహనరెడ్డి నాకు అవకాశం కల్పించిన వద్ద నుంచి నియోజకవర్గ ప్రజల మధ్యనే ఉంటున్నా. వారి సమస్యలు వింటూనే ఉన్నా. ఎమ్మెల్యే పదవి ప్రజాసేవ చేయటానికి ఇచ్చే అవకాశంగానే భావిస్తున్నా.

వివక్ష లేని పాలన జగనన్నదే

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు
- పట్టణంలోని 22వ వార్డులో ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారంలో అభివాదం చేస్తున్న మనోహర్ నాయుడు



ఫ్యాను గుర్తుపై ఓటువేయాలని కోరుతున్న కావటి

చిలకలూరిపేట: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఐదేళ్లు వివక్ష లేని పారదర్శక పాలన అందించిందని వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పట్టణంలోని 22వ వార్డులో పర్యటించారు. ముందుగా చౌత్ర సెంటర్‌లోని ఆంజనేయస్వామి గుడిలో, శివాలయంలో అర్చకులు శరత్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. వార్డులోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం కొనసాగించారు. స్థానిక ప్రజల సమస్యల్ని తెలుసుకుంటూ, ఐదేళ్ల పాలనలో వార్డులోని కుటుంబాలకు జరిగిన లబ్ధిని వివరిస్తూ.. కరపత్రాలు పంపిణీ చేస్తూ ఉత్సాహంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నింటినీ కూడా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం 99 శాతానికి పైగా అమలు చేశారని చెప్పారు. అంతేకాకుండా ఎన్నికల్లో ఇవ్వని హామీలను కూడా ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేశారని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే జగనన్నను ప్రజలంతా మద్దతుగా నిలిచి మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో పార్టీ ఎంపీ అభ్యర్థిగా పి అనిల్ కుమార్ యాదవ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, మాజీ సొసైటీ చైర్మన్ బిళ్లా శివయ్య, పార్టీ వార్డు ఇన్‌చార్జి నాగిశెట్టి భాగ్యలక్ష్మి, గట్టా రమేష్, ఇన్‌చార్జి కొత్రపాటి వంశీకృష్ణ, గోపిశెట్టి రాజశేఖర్, పాట్టి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

కూటమిని ఓడించేందుకు సిద్ధంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



వేల్పూరులో అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు
- వేర్వేరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

వినుకొండ(నూజెండ్ల): సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థులను ఓడించేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పిలుపునిచ్చారు. నూజెండ్ల మండలం జంగాలపల్లి, వి.అప్పాపురం, కొండలరాయుని పాలెం, చెరువుకొమ్ముపాలెం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకు ఆయా గ్రామాల ప్రజలు అడుగడుగున ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ 2014 నుంచి 19 వరకు వినుకొండ శాసనసభ్యుడిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు భూకబ్జాలు, రేషన్ మాఫియా, మద్యం మాఫియా, నాసిరకం రోడ్లు వేసి వందల కోట్లు ప్రజాధనం కొల్లగొట్టారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సహాయ సహకారాలతో వినుకొండ నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేశామో ప్రజలు గమనించాలన్నారు. నరసరావుపేట ఎంపీగా అనిల్‌కుమార్ యాదవ్‌ను, ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని కోరారు. అభివృద్ధిని చూసి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

జన్మభూమి రుణం తీర్చుకోవటం..

శావల్యాపురం: జన్మభూమి రుణం తీర్చుకోవటం దేవుడిచ్చిన వరమని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని, గంటావారిపాలెం, వేల్పూరు గ్రామాల్లో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొన్నారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు గజమాలతో ఘనంగా స్వాగతించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లా డుతూ ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయులు నాపై ఇష్టానుసారంగా ఆరోపణలు నిందలు వేయటం హేయమైన చర్య అన్నారు. నియోజకవర్గ చేపల మాఫీయా నాయకుడు మక్కెన మల్లిఖార్జునరావు గతంలో మాపార్టీలో ఉన్న సమయంలో మాట్లాడిన మాటలు ప్రస్తుతం మాట్లాడుతున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని వివరించారు.

అక్రమంగా మద్యం బాటిళ్లు తరలించే వ్యక్తి అరెస్టు

యడ్లపాడు: అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను అధికారులు పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని ఉన్నవ గ్రామ శివారు 918 మద్యం సీసాలను గోతంలో పెట్టుకుని ఆటోలో తరలిస్తుండగా యడ్లపాడు ఫ్లయింగ్ స్క్వాడ్ స్టాఫ్ ఇన్‌చార్జి తులసీదాస్ ఆధ్వర్యంలో పట్టుకుని యడ్లపాడు పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకున్న ఎస్‌ఐ శామ్యూల్ రాజీవ్‌కుమార్ ఆటో డ్రైవర్ పాలపర్తి వెంకటాద్రిను చిలకలూరిపేట కోర్టుకు హాజరుపరిచినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



మృతుడు కారసాని వెంకట్ (ఫైల్)

యడ్లపాడు: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు కాగా.. ఒకరు మృతి చెందిన సంఘటన గురువారం మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరులోని కొరిటిపాడుకు చెందిన మెడికల్ షాపు యజమాని కారసాని వెంకట్, మరోవ్యక్తి రాజేష్‌తో కలిసి స్కూటీపై ప్రయాణిస్తుండగా సంగం గోపాలపురం– చెంఘీఖాన్‌పేట గ్రామాల మధ్య ఉన్న జగనన్న కాలనీ సమీపంలోని మలువు వద్ద స్కూటీ అదుపుతప్పింది. దీంతో సమీపాన ఉన్న పొలం ఫెన్సింగ్‌కు ఏర్పాటు చేసిన రాతి స్తంభానికి ఢీకొంది. ఈ ప్రమాదంలో కారసాల వెంకట్ తలకు తీవ్రంగా, రాజేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. గాయాలైన వారిని చికిత్స నిమిత్తం గుంటూరుకు తరలించారు. చికిత్స పొందుతూ వెంకట్ (30) మృతి చెందినట్లు యడ్లపాడు ఎస్‌ఐ జె శామ్యూల్ రాజీవ్‌కుమార్ తెలిపారు.

కూటమికి మేం ఎందుకు ఓట్లు వేయాలి?

- 4 శాతం రిజర్వేషన్ల రద్దు చేస్తానందుకా?
- వైఎస్సార్ సీపీ యడ్లపాడు మైనార్టీసెల్ అధ్యక్షుడు సయ్యద్ ముజేఫా



వంకాయలపాడు లో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

యడ్లపాడు: ముస్లిం వర్గీయులు ఓట్లు వేసి కూటమిని నేతల్ని గెలిపిస్తే అందుకు ప్రతిఫలంగా చట్టబద్ధంగా సాధించుకున్న 4 శాతం రిజర్వేషన్‌ను రద్దు చేస్తారా... అంటూ వైఎస్సార్‌సీపీ యడ్లపాడు మైనార్టీసెల్ అధ్యక్షుడు సయ్యద్ ముజేఫా టీడీపీ చంద్రబాబుపై మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని వంకాయలపాడు గ్రామంలో పర్యటించారు. మైనార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ముస్లింలకు సీఎం జగన్ 58 నెలల కాలంలో ముస్లిం సామాజిక వర్గానికి జరిగిన లబ్ధి వివరాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ అభ్యున్నతికి పాటుపడిన వారిలో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి, ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అన్నారు. దారిద్ర్యరేఖకు దిగువగా ఉన్న ముస్లింల అభివృద్ధిని కాంక్షిస్తూ నాడు వైఎస్సార్ కల్పించిన 4శాతం రిజర్వేషన్‌ను తొలగించే కుట్రకు బీజేపీ నేతలు తెరదీశారన్నారు. ముస్లింలకు అణగదొక్కాలనే ప్రయత్నం చేస్తున్న దుష్ట కూటమి నేతలకు మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలందరూ తమ ఓట్ల ద్వారా గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ షేక్ నాజూలా, ఉప సర్పంచ్ సుభాని, నాయకులు షేక్ ఖాదర్‌బాష, మస్తాన్‌వలి, ఖాదర్‌మస్తాన్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఫ్యాన్ ప్రభంజనం ఖాయం



నరసరావుపేట రూరల్: రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ ప్రభంజనం ఖాయమని, మళ్ళీ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తుందని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్‌ఏ హనీఫ్ తెలిపారు. మండలంలోని పమిడిపాడు గ్రామంలో గురువారం రాత్రి హనీఫ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 59 నెలల కాలంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగనన్న అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు స్వాగతిస్తున్నారని తెలిపారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి సంక్షేమ పాలనకు మద్దతు తెలపాలని కోరారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పి.అనిల్‌కుమార్ యాదవ్‌లను భారీ మెజార్టీతో గెలింపించాలన్నారు. జగనన్న మరోసారి సీఎంగా ఎన్నుకుంటేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని తెలిపారు.

నిఘా నీడలో పోలింగ్ కేంద్రాలు

కేంద్రాల వద్ద గుంపులుగా చేరితే చర్యలు: టూటౌన్ సీఐ భాస్కర్



నరసరావుపేట టౌన్: పోలింగ్ కేంద్రాల వద్ద నిఘా నేత్రాలు ఏర్పాటు చేయనున్నట్లు టూటౌన్ సీఐ ఎ.భాస్కర్ గురువారం తెలిపారు. అన్ని పోలింగ్ సెంటర్‌లలో లోపల భాగంతోపాటు పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో గుమ్ముకూడితే చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికలు నిర్వహించే రోజు 144 సెక్షన్ అమల్లో ఉంటుంది కాబట్టి ఓటర్లు ఒక్కొక్కరిగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకుని వెళ్లాలన్నారు. ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు స్టేషన్‌లోని మోనిటరింగ్ రూంకు అనుసంధానం అయి ఉంటాయన్నారు. వాటిని సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ఎక్కడైనా జనం నలుగురికి మించి గుమికూడి ఉంటే అధికారులను అప్రమత్తం చేస్తారన్నారు. ఎన్నికల బందోబస్తుకు ప్రత్యేకంగా కేంద్ర బలగాలు విధులు నిర్వహించేందుకు అధిక సంఖ్యలో వచ్చారన్నారు. ఎటువంటి అపోహలకు వెళ్లకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

వార్డుల్లో మద్దతుగా ప్రచారం



వినుకొండ(నూజెండ్ల): వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్‌యాదవ్‌ల విజయాన్ని కాంక్షిస్తూ పట్టణంలోని 20వ వార్డులో వార్డు కౌన్సిలర్ నంది అంజనిదేవి నరసింహారావు దంపతులు భారీ ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. 179,180 బూత్‌ల పరిధిలోని వీధులు, ఇళ్లల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో మహిళలు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని గేదె మృతి

వినుకొండ(నూజెండ్ల): గుర్తు తెలియని వాహనం ఢీకొని గేదె మృతిచెందిన సంఘటన వినుకొండ రూరల్ మండలం చీకటీగలపాలెం వద్ద జాతీయరహదారిపై గురువారం జరిగింది. నూజెండ్ల మండలం టి.అన్నవరం గ్రామానికి చెందిన బాలకోటయ్యకు చెందిన గేదె రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి అక్కడికక్కడే మృతిచెందింది. గేదె విలువ రూ.80 వేలు ఉంటుందని బాధితుడు తెలిపాడు.

జగనన్నను గెలిపించుకుంటేనే సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి
- రావిపాడు, పాలపాడులో ఎన్నికల ప్రచారం



పాలపాడులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట రూరల్: ప్రతి కుటుంబానికి మేలు చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా నిలిచి ఎన్నికల్లో గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. మండలంలోని రావిపాడు, పాలపాడు గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత ఐదేళ్లలో సీఎం జగనన్న కులాలు, మతాలు, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు,నాయకులు ఘన స్వాగతం పలికారు. మహిళలు గుమ్మడి కాయలతో దిష్టితీశారు. జగనన్న ప్రచార పాటలకు మహిళలు డాన్సులు చేస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ ఇంటింటికీ అందుతున్న సంక్షేమ పథకాలను అడ్డుకునేందుకు టీడీపీ కుట్రచేస్తుందని తెలిపారు. ప్రతినెలా 1వ తేదీన వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి పెన్షన్ అందజేశారని గుర్తుచేశారు. వలంటీర్లను విధులు నుంచి తొలగించాలని టీడీపీ ఫిర్యాదు చేయడం వలనే గత రెండు నెలలుగా పెన్షన్ లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇంటింటికీ సంక్షేమం కావాలంటే జగనన్న మళ్లీ రావాలన్నారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేసిందన్నారు. ప్రతి గ్రామంలో సచివాలయం, ఆర్‌బీకే, హెల్త్ సెంటర్‌లను ఏర్పాటు చేయడం ద్వారా ఇంటి వద్దకే పౌరసేవలను అందించిన ఘనత సీఎం జగన్‌కు దక్కిందని తెలిపారు. బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న పార్టీ వైఎస్సార్ సీపీ అని తెలిపారు. పార్లమెంట్ అభ్యర్థిగా మొదటిసారి బీసీలకు కేటాయించి పి.అనిల్‌కుమార్ యాదవ్ పోటీలో నిలిపారని తెలిపారు. బీసీలకు వైఎస్సార్‌సీపీ కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పాలపాడు సర్పంచ్ సైకం సత్యనారాయణరెడ్డి, కాణాల చెంచురెడ్డి, కనికుట్ల చెన్నయ్య, పాపబొత్తుల యేసు, దావల చంటి, రావిపాడు వైఎస్సార్‌సీపీ నాయకులు మాదినేని వాసు, నూతలపాటి జోజి, కొలికొండ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



రావిపాడు ఎన్నికల ప్రచారంలో వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

బాబు యూటర్న్‌పై ఎద్దేవా

రొంపిచర్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఎద్దేవా చేసిన చంద్రబాబు తిరిగి అవే పథకాలనే ప్రోత్సహిస్తానని చెబుతున్న ఆ నాలుకా లేక తాటిమట్టా అని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఎద్దేవా చేశారు. మండలంలోని మర్రిచెట్టుపాలెం, బిహరావారిపాలెం, సంతగుడిపాడు గ్రామాల్లో గురువారం రాత్రి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. వలంటీర్ల వ్యవస్థను కించపరుస్తూ గోనెసంచులు మోయాలని, ఇళ్ల తలుపులు కొట్టి ఇబ్బందులు పెడుతున్నారన్న చంద్రబాబు ఆ వలంటీర్లనే ప్రోత్సహించటం చూస్తుంటే జగన్‌మోహన్ రెడ్డే రాష్ట్రానికి అన్నీ అర్హతలు ఉన్న ముఖ్యమంత్రి అన్నారు. అన్నీ వర్గాల ప్రజలకు సంక్షేమ పాలన అందించటంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సత్తాగల సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రెండు నెలల పాటు వలంటీర్ల సేవలు కనుమరుగు కావటంతో ఆ వ్యవస్థ విలువ ఏమిటో నేటికి చంద్రబాబుకు తెలిసిందన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని చర్చీలు, దేవాలయాలు ప్రార్థనలు, పూజలు నిర్వహించారు. డాక్టర్ కొండపల్లి వెంకటేశ్వర్లు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న మంగమ్మ

రొంపిచర్ల: మండలంలో వైఎస్సార్ సీపీ ప్రచారం ముమ్మరంగా కొనసాగుతుంది. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని మాచవరం, రొంపిచర్ల, సంతగుడిపాడు, ఎడ్వర్డ్‌పేట, అలవాల, విప్పర్లపల్లి, వి.రెడ్డిపాలెం, కర్లకుంట, కొత్తపల్లి, విప్పర్ల తదితర గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రానున్న రోజుల్లో కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలన్నారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి జగన్‌మోహన్ రెడ్డి పారిపాలనలోనే సాధ్యమని వారు తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటిచేస్తున్న డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటిచేస్తున్న డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. మోడల్ ఈవీఎంలు చూయించి ఓటు వేసే విధానాన్ని కూడా ఓటర్లకు తెలియజేశారు. రొంపిచర్లలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆ గ్రామ నాయకులు చపారపు గోపాల్‌రెడ్డి, పడాల చక్రారెడ్డి, గెల్లి చినకోటిరెడ్డి, గెల్లి బ్రహ్మరెడ్డి, పడాల రమణారెడ్డి, హనిమిరెడ్డి, కల్లి వెంటకరెడ్డి, కల్లి పిచ్చిరెడ్డితో పాటు పలువురు గ్రామ నాయకులు పాల్గొన్నారు. అలాగే ఎడ్వర్డ్‌పేట గ్రామంలో మాజీ ఎంపీపీ టి. మంగమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థలకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా తిరిగి ఎన్నికయ్యేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్వర్డ్‌పేట గ్రామ సర్పంచ్ జిడ్డు ఎర్రయ్య, మాజీ సర్పంచ్ కోడూరి వెంకటేశ్వరరెడ్డి, నాయకులు పంగా కొండయ్య, బాడిశ రత్తయ్య, అంజిరెడ్డి, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పది వడియరాజుల కుటుంబాలు చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: వడియరాజు కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఐదోవార్డు శివ సంజీవయ్య కాలనీకి చెందిన పది వడియరాజుల కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బండారు కోటేశ్వర రావు, తమ్మిశెట్టి అంకారావులకు నేతృత్వంలో పది కుటుంబాలు పార్టీలో చేరటం సంతోషకరమైన విషయమన్నారు. భవిష్యత్‌లో వీరందరికీ ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు అందజేసి వారి ఆర్థికాభివృద్ధికి పాటుపడతామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కె.జగన్‌మోహన్‌రెడ్డి కాకుమాను మంగపతిరెడ్డి, మాజీ కౌన్సిలర్ షేక్ మస్తాన్‌వలి, పున్నయ్య, రమేష్, సురేష్ పాల్గొన్నారు.

క్రిస్టియన్‌పాలెంలో...

నరసరావుపేట: స్థానిక ఐదోవార్డులోని క్రిస్టియన్ పాలెంలో మంగళవారం రాత్రి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సమక్షంలో జంగాల నెహేమియా, ప్రసాదు ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన 20 కుటుంబాలు ఆ పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో చేరాయి. వారందరికీ ఎమ్మెల్యే గోపిరెడ్డి కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు కాకుమాను మంగపతిరెడ్డి, కుక్కల పోలు, మల్లెల అనీల, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోనే కొనసాగుతాం

సుబ్బారెడ్డి కాలనీ యువకులు



కాలనీ యువకులతో వైఎస్సార్‌సీపీ నాయకులు చపారపు గోపాల్‌రెడ్డి

రొంపిచర్ల: మండల కేంద్రంలోని సుబ్బారెడ్డి కాలనీ యువకులు గురువారం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సీనియర్ నాయకులు చపారపు గోపాల్‌రెడ్డి స్వగృహంలో కలిసి వైఎస్సార్ సీపీలో కొనసాగుతామని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితం తాము నరసరావుపేటకు వెళ్లినప్పుడు టీడీపీ నాయకులు సంజీవరావు తమను టీడీపీలో చేరమని బలవంతం చేశారన్నారు. టీడీపీలోకి చేరితే ఒక్కొక్కరికి పదివేల రూపాయలు ఇస్తామని చెప్పి టీడీపీ అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద బాబు వద్దకు తీసుకెళ్లి బలవంతంగా టీడీపీ కండువాలు కప్పారన్నారు.

వారు ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. తమ కాలనీ వైఎస్సార్ సీపీకి కంచుకోట లాంటిదన్నారు. టీడీపీలోకి చేరామనేది అవాస్తవమన్నారు. వైఎస్సార్ సీపీని వీడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ విధంగా తాము టీడీపీలో చేరామని దుష్ప్రచారం జరుగుతుందన్నారు. ఇది మండల వైఎస్సార్‌సీపీ నాయకులు గమనించాలని కోరారు. అనంతరం వారికి నరసరావుపేట నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు చపారపు గోపాల్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల నాయకులు పడాల హనిమిరెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



మృతుడు కారసాని వెంకట్ (ఫైల్)

యడ్లపాడు: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు కాగా.. ఒకరు మృతి చెందిన సంఘటన గురువారం మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరులోని కొరిటిపాడుకు చెందిన మెడికల్ షాపు యజమాని కారసాని వెంకట్, మరోవ్యక్తి రాజేష్‌తో కలిసి స్కూటీపై ప్రయాణిస్తుండగా సంగం గోపాలపురం–చెంఘీజ్‌ఖాన్‌పేట గ్రామాల మధ్య ఉన్న జగనన్న కాలనీ సమీపంలోని మలుపు వద్ద స్కూటీ అదుపుతప్పింది. దీంతో సమీపాన ఉన్న పొలం ఫెన్సింగ్‌కు ఏర్పాటు చేసిన రాతి స్తంభానికి ఢీకొంది. ఈ ప్రమాదంలో కారసాల వెంకట్ తలకు తీవ్రంగా, రాజేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. గాయాలైన వారిని చికిత్స నిమిత్తం గుంటూరుకు తరలించారు. చికిత్స పొందుతూ వెంకట్ (30) మృతి చెందినట్లు యడ్లపాడు ఎస్‌ఐ జె శామ్యూల్ రాజీవ్‌కుమార్ తెలిపారు.

అక్రమంగా మద్యం బాటిళ్లు తరలించే వ్యక్తి అరెస్టు

యడ్లపాడు: అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను అధికారులు పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని ఉన్నవ గ్రామ శివారు 918 మద్యం సీసాలను గోతంలో పెట్టుకుని ఆటోలో తరలిస్తుండగా యడ్లపాడు ఫ్లయింగ్ స్క్వాడ్ స్టాఫ్ ఇన్‌చార్జి తులసీదాస్ ఆధ్వర్యంలో పట్టుకుని యడ్లపాడు పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ శామ్యూల్ రాజీవ్‌కుమార్ ఆటో డ్రైవర్ పాలపర్తి వెంకటాద్రిను చిలకలూరిపేట కోర్టుకు హాజరుపరిచినట్లు తెలిపారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి

- 24వ వార్డు బాలయ్యనగర్‌లో ప్రచారం చేసిన డాక్టర్ సుష్మితారెడ్డి
- మూడోవార్డులో ప్రచారం చేసిన వైఎస్సార్ సీపీ డాక్టర్ల బృందం



మూడో వార్డులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ డాక్టర్ల బృందం



విప్పర్లలో ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ సుష్మితారెడ్డి

నరసరావుపేట: స్థానిక 24వ వార్డు బాలయ్యనగర్‌లో బుధవారం పార్లమెంట్, ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ పి.అనిల్‌కుమార్‌యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ డాక్టర్ గోపిరెడ్డి సుష్మితారెడ్డి ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ గత ఐదేళ్లకాలంలో చేసిన అభివృద్ధి, అమలుచేసిన సంక్షేమం గురించి ముద్రించిన కరపత్రాన్ని ఓటర్లకు అందజేశారు. అలాగే పట్టణంలోని మూడోవార్డులో వైఎస్సార్‌సీపీ వైద్యబృంద సభ్యులు ఇంటింట ప్రచారం చేశారు. ప్రచారంలో పొడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ ఏఏవీ.రామలింగారెడ్డి, డాక్టర్లు కారసాని శ్రీనివాస్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, కామిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం శ్రీకాంత్‌రెడ్డి, సూరా ప్రదీప్ కుమార్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ షేక్ మస్తాన్‌వలి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్టర్ సుస్మితారెడ్డి ప్రచారం

రొంపిచర్ల : మండలంలోని విప్పర్ల, వడ్లమూడివారి పాలెం గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సతీమణి సుష్మితారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ నెల 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్సార్ సీపీ పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటిచేస్తున్న డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా పోటిచేస్తున్న డాక్టర్ పి. అనిల్ కుమార్ యాదవ్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. వైఎస్సార్ సీపీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రెండవ పర్యాయం ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డిని ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్ర మాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు గానుగపంట ఉత్తమ్‌రెడ్డి, అన్నెం పున్నారెడ్డి, బాల శ్రీనివాసరెడ్డి, గుండాల వెంకటేష్, పల్లపు అంజయ్య, ముక్కాల వెంకటరెడ్డి, తాడివాయి వెంకటేశ్వరరావు, కాశినేడి మస్తానయ్య, బాజీ, పలువరు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కూటమికి మేం ఎందుకు ఓట్లు వేయాలి?



వంకాయలపాడులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

యడ్లపాడు: ముస్లిం వర్గీయులు ఓట్లు వేసి కూటమి ని నేతల్ని గెలిపిస్తే అందుకు ప్రతిఫలంగా చట్టబద్ధంగా సాధించుకున్న 4 శాతం రిజర్వేషన్‌ను రద్దు చేస్తారా... అంటూ వైఎస్సార్‌సీపీ యడ్లపాడు మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ ముజేఫా టీడీపీ చంద్రబాబుపై మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని వంకాయలపాడు గ్రామంలో పర్యటించారు. మైనార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ముస్లింలకు సీఎం జగన్ 58 నెలల కాలంలో ముస్లిం సామాజిక వర్గా నికి జరిగిన లబ్ధి వివరాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ అభ్యున్నతికి పాటు పడిన వారిలో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి, ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అన్నారు. దారిద్ర్యరేఖకు దిగువగా ఉన్న ముస్లింల అభివృద్ధిని కాంక్షిస్తూ నాడు వైఎస్సార్ కల్పించిన 4శాతం రిజర్వేషన్‌ను తొలగించే కుట్రకు బీజేపీ నేతలు తెరదీశారన్నారు. ముస్లింలకు అణగదొక్కాలనే ప్రయత్నం చేస్తున్న దుష్ట కూటమి నేతలకు మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలందరూ తమ ఓట్లద్వారా గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.